క్లుప్తంగా

ఆదర్శ రక్తదాతలు



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఏసీపీ

చిల్పూరు : మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పోలెపల్లి రంజిత్‌రెడ్డి ఇప్పటి వరకు 26 సార్లు రక్తదానం చేయగా, స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ 23 సార్లు రక్తదానం చేశారు. రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన వీరికి ఆదివారం స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపీ భీమ్‌శర్మ, రఘునాథపల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు.

మండల కమిటీ ఎన్నిక



అధ్యక్ష, కార్యదర్శులు భూక్య వంశీకృష్ణ, భానుప్రకాశ్

జఫర్‌గఢ్ : మండలంలోని హిమ్మత్‌నగర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు భూక్య వంశీకృష్ణ యూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మగ్దుంతండా పాఠశాల ఉపాధ్యాయుడు భానుప్రకాశ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా భూక్య బాలోజీ, ఆర్.ఉదయశ్రీ, కోశాధికారిగా వంగ నాగరాజు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా ఐత కృష్ణమోహన్‌తో పాటు తదితరులను ఎన్నుకున్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండల కమిటీ..

స్టేషన్‌ఘన్‌పూర్ : యూటీఎఫ్ మండల కమిటీ అధ్యక్షుడిగా కోరుకొప్పుల రాజు, ఉపాధ్యక్షుడిగా ఎండీ.సలావుద్దీన్, ఉపాధ్యక్షురాలిగా డి.శ్యామల, ప్రధాన కార్యదర్శిగా ముడిదె రాము, కోశాధికారిగా మడికంటి పూర్ణచందర్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా తోట కిరణ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్, కోశాధికారి తాడూరి సుధాకర్, కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి టౌన్ : అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన దేవగిరి రామన్న శర్మ, జనగామ జిల్లా కమిటీ కోశాధికారిగా రాపాక అనిల్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆసంఘం రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

సన్మానం



రఘునాథపల్లి : మండల కేంద్రానికి చెందిన కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వై.కుమార్‌గౌడ్‌ను కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని విరేష్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి శాలువాలు, మెమొంటోలతో ఆదివారం హైదరాబాద్‌లో సన్మానించారు.

జఫర్‌గఢ్‌లో సుజిత్‌కుమార్‌కు..



జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం గ్రామానికి చెందిన తాటికాయల సుజిత్‌కుమార్ ఇటీవల డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడంతో ఆదివారం మాజీ సర్పంచ్ బొజ్జు భిక్షపతి ఆధ్వర్యంలో సన్మానం చేశారు. అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడు తాటికాయల ఆశోక్, బొజ్జు అరుణ్‌కుమార్, శోభన్‌బాబు, గబ్బెట విష్ణువర్ధన్, తాటికాయల సురేందర్, మచ్చ రాములు, వెంకటయ్య, భాస్కర్, వీరయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు పాదయాత్ర



కొడకండ్ల : మండలంలోని ఏడునూతుల గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు గాడిపెల్లి వెంకన్న శబరిమలకు పాదయాత్రగా బయలుదేరాడు. వెంకన్న 2002లో కన్నెస్వామిగా మాలధారణ ప్రారంభించారు. ఆదివారం హైదరాబాద్‌లోని అమ్మవారి ఆలయంలో ఇరుముడితో పాదయాత్ర బృందంతో కలిసి శబరిమలకు బయలుదేరాడు.

సిద్ధేశ్వరాలయంలో పూజలు



బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్ స్వయంభూ సిద్ధేశ్వరాలయంలో నారాయణపురం గ్రామానికి చెందిన ఆలయ డైరెక్టర్ జంగిటి నరేష్ దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ వంశీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా రోడ్లు

- పట్టించుకోని అధికారులు



అంబేడ్కర్‌సెంటర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న భారీ గుంత

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రానికి జంటపట్టణంగా ఉన్న శివునిపల్లి నుంచి పాలకుర్తి, జఫర్‌గఢ్‌కు వెళ్లే ప్రధాన రహదారుల మరమ్మతులు, రోడ్డు విస్తరణలు చేసి ఏడాదిన్నర గడవకముందే గుంతలమయంగా మారున్నాయి. కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో నాసిరకంగా నిర్మాణ పనులు చేపట్టగా ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రధానంగా శివునిపల్లి నుంచి జఫర్‌గఢ్‌కు వెళ్లే రోడ్డులో అంబేడ్కర్ సర్కిల్‌లో ఇటీవల కురిసిన వర్షాలతో రోడ్డుపై భారీ గుంతలు పడి ప్రమాదకరంగా ఉన్నాయి. అనునిత్యం వీఐపీలు తిరిగే ఈ రోడ్డుపై అంబేడ్కర్ సర్కిల్ వద్ద రోడ్డు అధ్వానంగా తయారైంది. రెండు రోజుల క్రితం ఇక్కడ రోడ్డుపై సిమెంట్‌లోడ్‌తో వెళ్తున్న లారీ దిగబడగా పడరానిపాట్లు పడ్డారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగడంతో పొక్లెయినర్ సహాయంతో లారీని బయటికి తీశారు. అదేవిధంగా శివునిపల్లి నుంచి పాలకుర్తికి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఘన్‌పూర్‌లో స్థానిక శివాజీచౌక్ వద్ద, బస్టాండ్ వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా మారినా సంబంధిత అధికారులకు పట్టడం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్లు తూతూమంత్రంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. గతంలో ఆయా రోడ్లపై పలుమార్లు రోడ్డు ప్రమాదాలు జరిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే స్పందించి రోడ్డు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం



చైర్మన్‌ను సన్మానిస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు

జనగామ రూరల్ : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యోగుల ఐక్యతకు టీజీఈ జాక్ కృషి చేస్తోందని జిల్లా జాక్ చైర్మన్ ఖాజా షరీఫ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎన్‌జీఓ కార్యాలయంలో ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా నూతక కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మహమ్మద్ ఖాజా షరీఫ్, టీఎన్జీఓ సెక్రటరీగా కోర్నెలీయస్, అడిషనల్ సెక్రటరీగా మైపాల్‌రెడ్డి, కో చైర్మన్ పి.చంద్రశేఖర్‌రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ పి.శ్రీనివాస్ ఎన్నికయ్యారు. టి.శ్రీధర్, బి.రవీందర్, భాస్కర్, రాంరెడ్డి, రాజయ్య, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

దబ్బగుంటపల్లి వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న పోలోజు నరేష్

బచ్చన్నపేట : మండలంలోని దబ్బగుంటపల్లికి చెందిన పోలోజు నరేష్‌కు తమిళనాడు గవర్నర్ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ తమిళనాడులోని అన్నా యూనివర్సిటీలో ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌లో పీహెచ్‌డీ పూర్తి చేశానని అన్నారు. ఈ మేరకు యూనివర్సిటీలో 45వ స్నాతకోత్సవంలో తమిళనాడు గవర్నర్ రవి చేతుల మీదుగా డాక్టరేట్ డిగ్రీని అందించారని పేర్కొన్నారు.

కరాటేలో బంగారు పతకాలు

జనగామ రూరల్ : రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జనగామ విద్యార్థులు బంగారు పతకాలు సాధించారని కోచ్ ఓరుగంటి సంతోష్ అన్నారు. విక్టరీ షాటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో ఇటీవల కాజీపేటలో నిర్వహించిన కరాటే పోటీలో జిల్లా కేంద్రానికి చెందిన విద్యార్థులు పర్పుల్ బెల్ట్ విభాగంలో అక్షిత్, మణివర్ధన్ బంగారు పతకాలు, ఆరెంజ్ బెల్ట్‌లో సామ్యూల్, జెస్సిక, దీక్షిత కాంస్య పతకాలు సాధించారు. అండర్–8 విభాగంలో శ్రీరాం, వర్షిణి, అంతిక, కృత్విక్, రజిత, అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు గెలుచుకున్నారని తెలిపారు.

వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ బోల్తా

స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని జిట్టెగూడెం గ్రామ పంచాయతీకి చెందిన వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తాపడిన సంఘటన ఆదివారం జరిగింది. గ్రామంలో ఓ శుభకార్యం కోసం కారోబార్ నునావత్ సిద్దు వాటర్ ట్యాంకర్‌లో నీరు తీసుకుని వెళ్తుండగా ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. కాగా ఆ సమయంలో అక్కడ ఎవ్వరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. జిట్టెగూడెం గ్రామ పంచాయతీకి చెందిన విషయాలపై కార్యదర్శి పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇష్టారాజ్యంగా జీపీ ట్రాక్టర్ తీసుకెళ్లడంతోనే బోల్తా పడిందని, ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే బాధ్యులు ఎవరని ప్రశ్నిస్తున్నారు. ఎంపీడీఓ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

క్రైం కార్నర్

యక్షగాన కళాకారుడు వెంకటయ్య మృతి



రాముడి వేషధారణలో వెంకటయ్య (ఫైల్)

దేవరుప్పుల : మండలంలోని అప్పిరెడ్డిపల్లెకు చెందిన ప్రముఖ యక్షగాన కళాకారుడు గద్దం వెంకటయ్య(56) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందాడు. శ్రీరాముడు, అర్జునుడు, కర్ణుడు వంటి వేషధారణలతో రక్తికట్టించే క్రమంలో ఇటు వృత్తి సాంస్కృతిక ప్రదర్శనలతోపాటు ప్రభుత్వ సమాచార పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు పలు రాష్ట్రాల్లో తెలుగు కళారూపాలకు వన్నెతెచ్చేలా ప్రదర్శనలు ఇచ్చారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం రోశయ్యచే ప్రశంసలు అందుకున్నారు. ఇటీవల అనారోగ్యానికి గురై అకాల మరణం పొందిన వెంకటయ్య కుటుంబసభ్యులకు తెలంగాణ సాంస్కృతిక విభాగం డైరెక్టర్ మామిడాల హరికృష్ణ, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వేర్వేరుగా ఫోన్‌లో ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాగా వెంకటయ్య అంత్యక్రియలకు పలు జిల్లాల కళాకారులు పెద్దఎత్తున చేరి నివాళులర్పించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి..

పాలకుర్తి టౌన్ : పాలకుర్తి మండలంలోని కంబాలకుంట తండా వద్ద శనివారం రాత్రి నడుచుకుంటు వెళ్తున్న బి.వెంకట్‌ను (55) ద్విచక్రవాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు.

సీపీఐ సీనియర్ నాయకుడు జనార్దన్..



జనగామ రూరల్ : సీపీఐ సీనియర్ నాయకుడు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ (65) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందాడు. సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ రాజారెడ్డి, కావటి యాదగిరి, సీపీఎం నాయకుడు బూడిద గోపి నివాళులర్పించారు. జనార్దన్ మృతదేహంపై సీపీఐ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం కమ్యూనిస్టు పార్టీలో తుది శ్వాస వరకు పేదలకు సేవ చేశారని అన్నారు. ఆయన మృతి కార్మిక వర్గానికి తీరని లోటని గొప్ప కమ్యూనిస్టు నాయకుడిని కోల్పోయమని అన్నారు. సీపీఐ పట్టణ కార్యదర్శి సోమయ్య, వైకుంఠం, సీనియర్ జర్నలిస్టు కన్నా పర్శరాములు, చింతకింది అరుణ, బాలనర్సయ్య, సుదర్శన్, నాగరాజుఉన్నారు.

'సదర్'కు తరలిన యాదవులు

జనగామ రూరల్ : హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న సదర్ సమ్మేళనానికి ఆదివారం జిల్లా యాదవ సంఘం నాయకులు తరలివెళ్లారు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సిద్ధిరాజ్, ముత్తయ్య, సమ్మయ్య, వెంకటేష్,, ప్రశాంత్, శేఖర్, భాస్కర్, కమలాకర్, బాలరాజు, శ్రీనివాస్, నాని, సుర సంపత్ ఉన్నారు.

నియామకం



లవన్‌కుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు

చిల్పూరు : మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన మంతెన లవన్‌కుమార్ గుప్తను ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా లవన్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని కట్టబెట్టిన జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపాడు.

జిల్లా ఆర్యవైశ్య మహాసభలో 13మందికి చోటు

కొడకండ్ల : మండలానికి చెందిన 13 మందికి ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కమిటీలో చోటు కల్పించడం సంతోషంగా ఉందని మండల అధ్యక్షుడు దామెర శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఈరంటి సాయికృష్ణ, యూత్ ఉపాధ్యక్షుడిగా గుండా పూర్ణచందర్, కార్యదర్శులుగా పాలేపు సతీష్, గజ్జి యాదగిరి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా దామెర రవిందర్, గజ్జి నాగన్న, మహిళ ఉపాధ్యక్షురాలిగా దామెర సునీత, కార్యదర్శిగా మంచినీళ్ల శోభ, డైరెక్టర్లుగా గుమ్మడవెల్లి భాస్కర్, బెలిదె ఉపేందర్,వడియాల స్వరూప, మంచినీళ్ల వెంకన్న, దామెర సతీష్‌లు నియామకమైనట్లు ఆయన తెలిపారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన ఆర్యవైశ్యులు

జఫర్‌గఢ్ : జనగామలో ఆర్యవైశ్యుల జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి మండలానికి చెందిన ఆర్యవైశ్యులు ఆదివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకుడు సీహెచ్ కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా నూతన అధ్యక్షుడిగా గంగిశెట్టి ప్రమోద్‌కుమార్‌తో పాటు కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి మండలం నుంచి అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు తరలివెళ్లినట్లు తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్ : మండలంలోని ఉప్పుగల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1997–98లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. వివిధ రంగాల్లో స్థిరపడి 26 ఏళ్ల తర్వాత పాఠశాల వేదికగా పూర్వ విద్యార్థులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకోవడంతో పాటు తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ.25వేల విలువైన సామగ్రిని బహూకరించారు. గురువులు ఎస్.సదానంద్, కుమారస్వామి, వై.నాగయ్య, మల్లారెడ్డి, సుదర్శన్‌రావు, రాజు, గిరిజ, రంజిత్‌కుమార్‌తో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించండి



ఎమ్మెల్యే శ్రీహరితో వెంకటాద్రిపేట నాయకులు

చిల్పూరు : మండలంలోని వెంకటాద్రిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆదివారం గ్రామశాఖ అధ్యక్షుడు గొడిశాల రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిశారు. వెంకటాద్రిపేట నుంచి గుండ్లసాగరం వరకు పెండింగ్‌లో ఉన్న బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించాలని, దేవాదుల పైపులైన్ ద్వారా వెంకటాద్రిపేట, వడ్డెగూడెం చెరువులను నింపేందుకు రూ.80 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు స్పందించిన కడియం త్వరలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నకూస కుమార్, కందుల రఘుపతి, రమేశ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సంపత్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, పవన్, మధుకర్, యాకోబు, ప్రసాద్, శ్రీను పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని వినతి

జఫర్‌గఢ్ : జఫర్‌గఢ్ చర్చి అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంచాల ఎల్లయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరికి శనివారం రాత్రి విన్నవించారు. కార్యక్రమంలో పాస్టర్ క్రిస్టఫర్‌తో తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఇబ్బంది పెట్టొద్దు



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రమేశ్

రఘునాథపల్లి : కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బంది పెట్టొద్దని, నిర్వాహకులు కేంద్రాలను సజావుగా నిర్వహించాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గాదె రమేశ్ సూచించారు. ఆదివారం మండలంలోని రఘునాథపల్లి, శ్రీమన్నారాయణపురం, ఇబ్రహీంపూర్, లక్ష్మితండాలో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను ఆశ్రయించి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏ–గ్రేడ్ వరి క్వింటా రూ.2,320, కామన్ గ్రేడ్‌కు రూ.2,300, సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్‌ను ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. కార్యక్రమంలో సీసీలు భాగ్యలక్ష్మి, ఎల్లస్వామి, నాయకులు పోకల శ్రీనివాస్, షబ్బీర్, చింత నరేష్, నూనె ఉప్పలయ్య, మోర్తాల మహేందర్, ఎండీ యాకూబ్, గ్యార నాగరాజు, నర్సింగరావు, నాగరాజు, రామచంద్రు, ఆశాలు, కుమార్, హమాలీ సంఘం అధ్యక్షుడు కొమురెల్లి, గ్రామైఖ్య సంఘాల అధ్యక్షులు పబ్బ నాగలక్ష్మి, అంబీరు అరుణ, వీఓఏ వరలక్ష్మి, యాదలక్ష్మి, చింత స్వప్న, శ్రీవాణి, సుప్రియ, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ గ్రంథాలు చదవాలి



దాసన్నగూడెంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాలను పరిచయం చేస్తున్న సేవా సమితి సభ్యులు

రఘునాథపల్లి : ప్రబోధానంద యోగీశ్వరుల గ్రంథాల్లోని దేవాలయాల రహస్యాలను ప్రతి ఒక్కరూ చదవి తరించాలని హిందూ జ్ఞాన వేదిక సభ్యులు దేవేంద్ర, ఉపేందర్, రామరాజు తెలిపారు. ఆదివారం మండలంలోని ఖిలాషాపూర్, దాసన్నగూడెంలో దీపావళి ఉత్సవాలను పురస్కరించుకొని త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో మొట్టమొదటి కృతయుగంలోనే దేవుడు మానవ రూపకంగా జన్మించి దేవాలయాలను నిర్మించాడన్నారు. మానవులందరికీ భగవద్గీత అవసరమని, గీతలో ఉన్న ధర్మాలను ప్రతి ఒక్కరూ ఆచరించి శ్రీకృష్ణ పరమాత్మ లోనికి ఐక్యం కావాలని వారు కోరారు.

ఉచిత మధుమేహ శిబిరం



వైద్యశిబిరం నిర్వహిస్తున్న ప్రతినిధులు

రఘునాథపల్లి : స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్ష వైద్యశిబిరం నిర్వహించారు. 50 మందికి పరీక్షలు నిర్వహించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కందుల అనిల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి వారం ఉచిత మధుమేహ శిబిరం నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రదీప్‌కుమార్, లక్ష్మణ్, రవికుమార్, కృష్ణకుమార్, రహీంపాషా తదితరులు ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



జఫర్‌గఢ్: నగదు అందజేస్తున్న మిత్రులు



రఘునాథపల్లి: భాస్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న స్నేహితులు



బచ్చన్నపేట: నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన కుందారపు కమలాకర్ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు ఆదివారం కమలాకర్ తల్లి సాంబలక్ష్మికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. రాపర్తి రాజు, కుసుమ కిరణ్‌కుమార్, బజ్జూరి సతీష్, కూరపాటి విజయ్‌కుమార్, వడ్లకొండ యాదగిరి, అంబటి యాదగిరి, గాదె శ్రీనివాస్, సముద్రాల కుమారస్వామి, ఎనగందుల శ్రీనివాస్, ఇమ్మడి సునీల్, యార శ్రీనివాస్, భిక్షపతి, వడ్లకొండ సారయ్య, లోకిని కవిత, గుర్రపు సతీష్‌తో పాల్గొన్నారు.

ఆర్థికసాయం

బచ్చన్నపేట : మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన మూసిని శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా ఆదివారం పలువురు ఆర్థికసాయం అందజేశారు. 1989–90 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.25 వేలు, అలాగే బీజేపీ నేతలు బళ్ల శ్రీనివాస్, గుంటిపల్లి సత్యనారాయణ రూ.10 వేలు, గొడుగు శ్రీనివాస్ రూ. 5వేలు అందజేశారు.

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన జి.నాగేశ్వర్ ఇటీవల మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని 1978–80లో ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆర్థికసాయం అందజేశారు. నాగేశ్వర్ కుమారుడు సంతోష్‌కుమార్‌కు రూ.45,350ల నగదును అందజేశారు. పూర్వ విద్యార్థులు ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, వెంకటయ్య, ఆంజనేయులు, ప్రభాకర్, రాజేశం, శంకరయ్య, వెంకటేశం, భిక్షపతి, రాంమ్మూర్తి, ఏశనాథం, లక్ష్మారెడ్డి పలువురు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి సాయం

రఘునాథపల్లి : మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామానికి చెందిన తిప్పారపు భాస్కర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న నిడిగొండ ఉన్నత పాఠశాలలో 2000–01 బ్యాచ్ పదో తరగతి చదివిన మిత్రులు ఆదివారం భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు జమ చేసిన రూ.23వేల నగదును బాధిత కుటుంబానికి అందించి దాతృత్వం చాటారు. పూర్వ విద్యార్థులు బిర్రు నాగేష్, గ్యార నాగరాజు, గద్దం సుజాత, గర్వందుల వేణు, మల్కపురం కుమార్, గాజులపాటి వీరోజి, మోహన్, బిర్రు నాగరాజు ఉన్నారు.



బచ్చన్నపేటలో..

పరామర్శ

దేవరుప్పుల : మండలంలోని కోలుకొండకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బోనగిరి యాకస్వామి తండ్రి చంద్రయ్య మృతి చెందగా బీఆర్ఎస్ జిల్లా యువజన నాయకుడు బబ్బూరి శ్రీకాంత్‌గౌడ్ పరామర్శించారు.

'స్థాయికి మించి విమర్శలు సరికాదు'



కొడకండ్ల : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డిలపై జీసీసీ మాజీ చైర్మన్ అభిమన్‌గాంధీ నాయక్ స్థాయిని మించి విమర్శలు చేయడం తగదని గిర్నితండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సుధీర్‌నాయక్ హెచ్చరించారు. ఆదివారం గిర్నితండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి మండలం మేకలతండాకు చెందిన శ్రీను మృతి బాధాకరమని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం అభిమన్‌గాంధీ విమర్శలు చేస్తున్నారని అన్నారు. నాయకులు హేమాని, శ్రీనునాయక్, గోవింద్‌నాయక్, రవినాయక్, కిషన్‌నాయక్, సోములు, నీమానాయక్, సూర్యానాయక్, సూరజ్ పాల్గొన్నారు.